# నెల్లుట్ల ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు దాం.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల, గణపురం, ఏప్రిల్, 9 (ప్రజాజ్యోతి)** మండలంలోని నెల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామం ము నియోజకవర్గంలోని పెద్ద గ్రామాలలో ఒకటని నెల్లుట్ల గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా నిలిపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెల్లుట్ల గ్రామంలో కోటి రూపాయలతో మెయిన్ రోడ్డు నిర్మాణం, 25లక్షలతో అతి పెద్ద మహిళా కమ్యూనిటీ హాల్

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

శుక్రవారం | 10 | ఏప్రిల్ | 2026 • పేజీలు : 10



# ములుగు జిల్లాలో "మన ఇసుక వాహనం" అమలు

- ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి
- ఇసుక పంపిణీలో పారదర్శకతకు కట్టుదిట్టమైన చర్యలు
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** నేటి నుండి ములుగు జిల్లాలోని పది మండలాలలో "మన ఇసుక వాహనం" అమలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు,స్థానిక గృహ నిర్మాణాలకు,ఇందిరమ్మ ఇండ్లుకు,ప్రభుత్వం చేపట్టిన నిర్మాణ అవసరాలకు కావలసిన ఇసుకను సరఫరా చేసేందుకు జిల్లాయంత్రాంగం "మన ఇసుక వాహనం" పేరుతో ఇసుక పాలసీని అమలులోకి తీసుకు వచ్చిందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సాధారణ ప్రజలకు,ఇందిరమ్మ ఇండ్లకు, ప్రభుత్వం చేపట్టిన నిర్మాణ అవసరాలకు ఇసుకను కనిష్ట ధరకు అందించడమే కాకుండా,ప్రైవేట్ వ్యక్తులకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా నేరుగా ప్రభుత్వమే ఇసుకను వినియోగదారులకు సరఫరా చేయనుంది.ఇసుక రవాణాతో ఇబ్బందులు అదిగమించడంతోపాటు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని,జిల్లా కలెక్టర్,

మిగతా 2 లో...




# ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ఎయిడ్స్ నివారణపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే కళాజాత ద్వారా పాటలు ఆలపించి, అవగాహన కల్పిస్తూ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎయిడ్స్ ఒక నివారించలేని వ్యాధి అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం వాడిన సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను

మిగతా 2 లో...

# ప్రశ్నిస్తే విలేకరుల పై కేసులు, బెదిరింపులా..?

- పర్వతగిరి పీహెచ్ సీలో అవగాహన వైఫల్యం పై సంచలన వివాదం..



**పర్వతగిరి, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించాల్సిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాల అమలు పై ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారుల స్పందన, సిబ్బంది అభిప్రాయాలు, ప్రజల సందేహాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పత్రికల్లో ప్రచురితమైన సమాచారం ప్రకారం, పీహెచ్సీ పరిధిలో నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాల

మిగతా 2 లో...

# వాణిజ్య, గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదు..

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి..



**హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09, (ప్రజాజ్యోతి):** పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జి), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్జి) వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మేఘా పైప్ లైన్ న్యాచురల్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టనున్న గ్యాస్ సరఫరాకు సంబంధించి పౌర సరఫరాలు, పోలీస్, పరిశ్రమలు

మిగతా 2 లో...

## ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

(మొదటి పేజీ తరువాయి...)

పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో కూడా 2040 ఎయిడ్స్ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం 1342 మంది బాధితులకు జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ ఆసుపత్రిలో గల ఏఆర్టీ కేంద్రంలో అవసరమైన చికిత్స అందిస్తున్నామన్నారు. జనగామ, ఘనపూర్ స్టేషన్ లలో ఐసీటీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు బాధితులు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. పల్లెల్లో, పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు కళాజాతలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డా. అశోక్, ప్రోగ్రామ్ అధికారి ఎస్టీఈపీ, డా. కమల్ హసన్, డా. శ్రీతేజ, ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారులు, ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, ట్రాన్స్జెండర్లు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే విలేకరుల పై కేసుల బెదిరింపులా..?

(మొదటి పేజీ తరువాయి...)

అమలు పై ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. అయితే, ఈ అంశంపై పూర్తి స్థాయి అధికారిక గణాంకాలు, వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది. కార్యక్రమాల అమలు, లబ్ధిదారుల వివరాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై స్పందించిన మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, పత్రికల్లో వచ్చిన కథనాలను అసత్య ప్రచారం గా పేర్కొన్నట్లు సమాచారం. అలాగే, అసత్య సమాచారం ప్రచురితమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యాఖ్యలు పత్రికా వర్గాల్లో చర్చకు దారి తీసాయి. ఇదిలా ఉండగా, కొంతమంది సిబ్బంది తమపై వచ్చిన ఆరోపణలు, మెమోలు వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు సమాచారం. పత్రికల్లో వచ్చిన కథ



నాల నిజానిజాలపై స్పష్టత రావాలని, సంబంధిత అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాలని వారు కోరుతున్నట్లు తెలుస్తోంది. కేంద్ర నిర్వహణకు సంబంధించిన కొన్ని అంశాలు అటెండెన్స్ నమోదు, ఫీల్డ్ కార్యకలాపాల రికార్డుల పై కూడా స్థానికంగా చర్చ జరుగుతున్నప్పటికీ, ఈ విషయాలపై అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడాల్సి ఉంది. అలాగే సిబ్బంది వినియోగం, ఇతర కార్యాలయాలకు అటాచ్ మెంట్ వంటి అంశాలపై కూడా కొంత మంది అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ నిర్ణయాల ప్రభావం సేవలపై ఎలా ఉందనే అంశంపై అధికారుల వివరణ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సంప్రదించగా, సంబంధిత వివరాలు సేకరించి స్పందిస్తామని తెలియజేస్తామని సమాచారం. అయితే పూర్తి స్థాయి అధికారిక వివరణ ఇంకా వెలువడలేదు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ అంశంపై స్పష్టమైన సమాచారం వెలువడాలని స్థానికులు కోరుతున్నారు.

## ములుగు జిల్లాలో "మన ఇసుక వాహనం" అమలు



(మొదటి పేజీ తరువాయి...)

చైర్మన్, ఇసుక యాజమాన్య సంస్థ, ములుగు తెలుపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మన ఇసుక వాహనం" అమలు ములుగు జిల్లాలోని 10 మండలాల్లో అందుబాటులోకి వచ్చింది. జిల్లాలోని మొట్లగూడెం, పస్రా, రాఘవపట్నం, రంగా పూర్, సోమలగడ్డ (గోవిందరావు పేట మండలంలో) గ్రామాల్లో ఇసుక రీచ్లను ఏర్పాటు చేశారు. కత్తిగూడెం, రాజుపేట, బోర్ నర్సాపూర్ (మంగపేట మండలంలో), బుట్టాయిగూడెం (కన్నాయిగూడెం మండలంలో), దానవాయి పేట, వెంకటాపురం (జడ్), వాడగూడెం (జడ్) నూగూరువెంకటాపురం మండలంలో), నర్సాపూర్, పంబాపూర్, బొల్లె పల్లి, ఊరట్టం, మేడారం, రంగా పూర్, కాల్వపల్లి (తాడ్వాయి మండలంలో), కొండాయి, మానసపల్లి (ఏటూరు నాగారం మండలంలో) ఇసుక రీచ్ లను ఇసుకను గుర్తించి 'మన ఇసుక వాహనం". ఆన్ లైన్ వెబ్ సైట్ పొదుపరచడం జరిగిందని తెలిపారు. ఇసుక కావలసిన వినియోగదారులు ఆన్ లైన్ వెబ్ సైట్ (https://tsmiv.cgg.gov.in) నందు వారి వివరములను నమోదు చేసుకొని, కావలసిన ఘన పరిమాణానికి ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ లేదా యూపీఐ ద్వారా చెల్లింపులు చేసి ఇసుకను నేరుగా ఇంటివద్దే పొంద వచ్చునని, జిల్లా యంత్రాంగం ఇసుక రవాణా చేయాల్సిన దూరాన్ని బట్టి ధర నిర్ణయించిందని అన్నారు. ఇసుక సరఫరా సమాచారం కొరకు స్థానిక తహశీల్దార్ ను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, డిఆర్డీ ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఏడి మైన్స్ జయరాజు, పిడి హౌసింగ్ సూర్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం... ఎమ్మెల్యే కడియం శ్రీహరి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. అలాగే రెండో విడతలో మరో 50ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కనిపిస్తాయని అన్నారు. గత పాలకులు బిడ్డకు ఒక రూమ్, అల్లునికి ఒక రూమ్ అంటూ ఎన్నో మాటలు చెప్పారని కానీ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేద వారి స్వంత ఇంటి కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. నెల్లుట్ల చెరువులోకి జనగామ డ్రైనేజి నీరు రాకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడానని త్వరలోనే సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ చేయనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి వద్ద యూటర్న్ ఏర్పాటు కు సైతం అధికారులతో మాట్లాడానని త్వరలోనే దాన్ని కూడా యూటర్న్ ఏర్పాటటు అవుతుందని అన్నారు. నెల్లుట్ల వాగు చెక్ డ్యామ్ కం రోడ్డు త్వరలోనే నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. పోచమ్మ గుడి వద్దకు సిసి రోడ్డు, కబరస్తాన్ వరకు సిసి రోడ్డు వంటి అభివృద్ధి పనులన్నీటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలలో పని చేసే వారిని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని, దొంగలను ఎన్నుకుంటే మనదగ్గరే మన జేబులకే చిల్లులు పెడతారని అన్నారు. మీ ఆశీర్వాదం, మద్దతు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటి చైర్మన్ గా భాస్కర్



**వెంకటాపూర్ ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ శివారులో గల ఎరుకల నాంచారి జాతర ఉత్సవ కమిటి చైర్మన్ గా పల్లకొండ భాస్కర్ ను నియమించినట్లు తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ప్రకటించారు. ఈ మేరకు గురువారం రామానుజాపూర్ గ్రామంలో ఉత్సవ కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పల్లకొండ భాస్కర్ మాట్లాడుతూ.. ఆదివాసీల అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఎరుకల నాంచారమ్మ జాతర మే 1న నిర్వహిస్తామని అన్నారు. అనంతరం రామానుజాపూర్ గుంటూరుపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎరుకల నాంచారమ్మ జాతర కమిటి చైర్మన్ పల్లకొండ భాస్కర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామానుజాపూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాణిజ్య గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదు..




(మొదటి పేజీ తరువాయి...)

ఆర్ అండ్ బీ, విద్యుత్, పంచాయతీ, ఇతర శాఖలతో పాటు మేఘా గ్యాస్ ప్రతినిధులతో జిల్లా స్థాయి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) విస్తరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ లో భాగంగా గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ)లను సరఫరా చేసేందుకు పైప్ లైన్ల ద్వారా చేపట్టే ప్రక్రియ గురించి మేఘా గ్యాస్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. ఎక్కడెక్కడ మేఘా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) గ్యాస్ సరఫరా అవుతుంది, జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని రిజిస్ట్రేషన్స్ అయ్యాయని, గ్యాస్ సబ్సిడీ గురించిన వివరాలను గ్యాస్ సంస్థ ప్రతినిధి అవినాష్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. వివిధ శాఖలకు సంబంధించి అనుమతుల కోసం నోడల్ అధికారిగా పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్ వ్యవరిస్తారని అన్నారు. ఈ గ్యాస్ వినియోగానికి దరఖాస్తు చేసే విధానాన్ని ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఎలా దరఖాస్తు చేయాలో సంబంధిత పోర్టల్ గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. తక్కువ ధర, సురక్షిత సదుపాయాలు కల్పిస్తునందున ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. సిటి పరిధిలో గ్యాస్ కొరత నుండి సరియైన సదుపాయాలు కల్పించడం మొదలగు విషయాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, మేఘా గ్యాస్ సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ అవినాష్, డీసీఎస్వో వాజిద్ అలీ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, హనుమకొండ ఏసీపీ నరసింహరావు, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, జీఎం నవీన్ కుమార్, డీపీవో లక్ష్మీ రమాకాంత్, పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, ఇతర శాఖల అధికారులు, మేఘా గ్యాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

- **బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి: బిజెపి నేతల పిలుపు**



**నెక్కొండ, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** నెక్కొండ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్ అధ్యక్షతన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రశిక్షణ అభియాన్ జోనల్ కో ఆర్డినేటర్ దామోదర్ రెడ్డి పార్టీ కార్యవిస్తరణ ఆవశ్యకతను వివరిస్తూ, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం రాష్ట్ర నాయకులు చాడా శ్రీనివాస్ రెడ్డి పార్టీ చరిత్ర వికాసం అంశంపై మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు సాగించిన ప్రయాణం మరియు సిద్ధాంతాలను కార్యకర్తలకు వివరించారు. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బూత్ పటిష్టత గురించి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ చేరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణ పొందారు.

# బంగారం ఇస్తే.. పోలీస్ ఉద్యోగం ఇప్పిస్తా..

- వివాహితను ట్రాప్ చేసిన
- యూట్యూబ్ ఛానల్ సిఇఓ
- న్యాయం చేయాలని పిల్లలతో భర్త వేడుకోలు





**పరకాల, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)** తాను పేరున్న జర్నలిస్టును, పెద్ద పెద్ద అధికారులతో మంచి సంబంధాలు ఉన్నవని ఓ వివాహితకు మాయ మాటలు చెప్పి పోలీసు ఉద్యోగం ఇప్పిస్తానని ట్రాప్ లో పడేశాడు ఓ యూట్యూబ్ ఛానల్ సిఇఓ. పరకాలలో వెలుగులోకి వచ్చింది. ఓ వివాహిత కుటుంబానితో ఉన్న దూరపు బంధుత్వాన్ని ఆసరాగా చేసుకుని సదరు జర్నలిస్ట్ ఆ మహిళతో చనువు ఏర్పర్చుకొని ఉద్యోగం ఇప్పించే పేరిట ఆరు తులాల బంగారాన్ని కూడా కాజేశాడు. బంగారంతో వివాహిత ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో తన ఇద్దరు పిల్లలతో భర్త, తల్లి దండ్రులతో కలిసి గురువారం పరకాల ప్రెస్ క్లబ్ కు వచ్చి గోడు వెళ్ళబోసుకున్నారు. విలేకరులకు తెలిపిన ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురంకు చెందిన నయీమ్ పాషా పరకాలలో యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ గా పని చేస్తూ హన్మకొండ జిల్లా కమలాపురంకు చెందిన ఎండి మసూద్ కుటుంబానితో పరిచయం ఏర్పర్చుకున్నాడు. ఈ క్రమంలో మసూద్ భార్యకు పోలీస్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి చనువు పెంచుకున్నాడు. తన భార్యకు మాయ మాటలు చెప్పి ఉద్యోగం పేరిట ఆరు తులాల బంగారాన్ని కాజేశాడని వివాహిత భర్త మసూద్ తెలిపాడు. కొద్ది రోజుల క్రితం ఇంట్లో చెప్పకుండా తన భార్య వెళ్ళిపోయిందని, దీనికి జర్నలిస్ట్ నయీమ్ పాషా కారణమని చెప్పాడు. జర్నలిస్ట్ ముసుగులో తన కుటుంబానికి ద్రోహం చేసిన నయీమ్ పాషా నుంచి తమకు న్యాయం చేయాలని, ఈ విషయమై పోలీసులను ఆశ్రయించనున్నట్లు మసూద్ తో పాటు ఆయన తండ్రి రాజ్ మహ్మద్ విలేకరులకు తెలిపారు.

## మొక్కజొన్న పంట రైతులు పండించడమే శాపమా..?

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి )** ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాల్లో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2400 చెల్లిస్తామని ప్రకటించిందని అన్నారు. రైతులు ఆరుగాలాలపాటు ఇల్లు విడిచి రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయంలో కొనుగోలు కేంద్రాల్లో గోన సంచులు రైతుల పొలాల వద్దకు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాలకు కలిపి ఒకే కొనుగోలు కేంద్రాన్ని ఎల్కతుర్తిలో ఏర్పాటు చేయడంతో భీమదేవరపల్లి రైతులు దూర ప్రయాణం చేసి మరింత కష్టాలు పడాల్సి వస్తుందని తెలిపారు. మార్కెట్ యార్డ్ కు మొక్కజొన్న తీసుకురావడంలో డంపు చేయడం మళ్ళీ నింపి కాంట వేయడం వంటి ప్రక్రియల్లో అదనపు ఖర్చులు భారం అవుతున్నాయని తెలిపారు. గోన సంచులు ఇవ్వడంలో విఫలమవ్వడంతో రైతులు చివరికి దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని వారు క్వింటాకు కేవలం రూ.1700 మాత్రమే చెల్లిస్తున్నారని విమర్శించారు. రైతులకు అందని గోన సంచులు దళారులకు ఎలా అందుతున్నాయో అనుమానాలు వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల సిబ్బంది దళారులు కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల వల్ల 100 క్వింటాళ్ల మొక్కజొన్న పండించే రైతు సుమారు రూ.70000 వరకు నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి రైతుల పొలాల వద్దకే గోన సంచులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు అకాల వర్షాల భయంతో రైతులు నిద్ర లేకుండా పంట అమ్ముడయ్యే దాకా ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొక్కజొన్నల కొనుగోలు విషయంలో న్యాయంగా ఉండాలని లేదంటే రైతులతో కలిసి రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.

## కమలాపూర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక..!

- చైర్మన్, వైస్ చైర్మన్ గా పుల్ల శ్రీనివాస్, శనిగరపు వంశీ
- అంబేడ్కర్ జయంతిని విజయవంతం చేయండి..!
- అంబేడ్కర్ ఆశయ సాధనలో ముందుకు సాగాలి..!



**కమలాపూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఈనెల ఏప్రిల్ 14న నిర్వహించబోయే జయంతి ఉత్సవ కమిటీని హన్మకొండ జిల్లా కమలాపూర్ అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో, అంబేడ్కర్ యువజన సంఘం నేతలు, ప్రజా సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గా కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు శనిగరపు వంశీ నియమితులయ్యారు. సలహాదారులుగా మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, 13 వ వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్ బాబు, అంబేద్కర్ వాది, పోలీస్ కానిస్టేబుల్ పుల్ల శంకర్, 16వ వార్డు సభ్యులు పుల్ల ఐలయ్య, కమిటీ సభ్యులుగా జన్ను బిక్షపతి, పుల్ల రాజు, మాట్ల కళ్యాణ్, ఓస్కులు పవన్ కళ్యాణ్, పుల్ల శ్రీకాంత్, మాట్ల మహేశ్వర్, గిన్నారపు సుధీర్ ఎన్నిక కాబడ్డారు. ఈ మేరకు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ కమిటీ ఎన్నికను ప్రకటించారు. చైర్మన్ పుల్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ శనగరపు వంశీలు మాట్లాడుతూ.. ఈనెల 14న నిర్వహించబోయే అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల వాదులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహనీయునికి ఘన నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయ సాధనలో నేటి యువతరం ముందుకు సాగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము, పుల్ల నవీన్, పుల్ల పున్నం చందర్, మాట్ల శ్రీధర్, కొయ్యడ అశోక్, శనిగరపు పవన్, కొయ్యడ సునీల్, పులి వెంకటరమణ, కొలుగూరి హవీష్, గుంపుల అశోక్, గంగారపు సునీల్, కొయ్యడ రమేష్, కొలుగూరి సాయి, మాట్ల అన్వేష్, మాట్ల వంశీ, గిన్నారపు సుందర్, మాట్ల ఋషి నందన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**హసన్ పర్తి, ఏప్రిల్ –9 (ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో ఆటో నిలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గడ్డం సరిత ఆర్థిక సహాయంతో, తన భర్త కీర్తిశేషులు గడ్డం శీను జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రయాణికులు, బాటసారులకు ఉపశమనం కలిగించే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఎండలు మండుతున్న సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామంలోని ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దాత గడ్డం సరితను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు సభ్యురాలు బత్తిని అనూష, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పల్లె చంద్రకుమార్ గౌడ్, తాళ్లపల్లి సదానందం గౌడ్, కుమ్మరి రాజు, తాళ్లపల్లి హరీష్ గౌడ్, తాళ్లపల్లి శీను గౌడ్, ఆర్ సారయ్య, బాలవికాస సమన్వయకర్తలు బరిగేల రమ, అలువాల శోభ, పుల్ల పద్మ, బాలవికాస మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం ద్వారా ఐదుగురికి ప్రాణదానం



**హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి. శ్రీనివాస్ రావు గారి తమ్ముడు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడిగా సేవలందించిన ఇ.వి. సతీష్ కుమార్ (56) బ్రెయిన్ హెమరేజ్ కారణంగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం బ్రెయిన్ డెడ్ స్థితిలో కన్నుమూశారు. సామాజిక, రాజకీయ రంగాలలో చురుకుగా పనిచేసిన ఆయన ప్రజలకు చేరువైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తీరని లోటుగా మిగిలింది. ఈ విషాద సమయంలోనూ కుటుంబ సభ్యులు అసాధారణ ధైర్యంతో ముందుకు వచ్చి, ఆయన అవయవాలను దానం చేయాలని నిర్ణయించారు. ఈ మహోన్నత నిర్ణయం ద్వారా ఐదుగురికి కొత్త జీవితం లభించనుంది. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ చర్యను పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా సతీమణి ఇ.వి. అనురాధ, కుమారుడు ఇ.వి. అమయ్ రాణా మాట్లాడుతూ., ఆయన అవయవ దానం ద్వారా ఇతరులకు జీవం దక్కడం తమకు ఓదార్పునిచ్చిందని, ఆయన సేవా భావం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ముందడుగు

- డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను ఆధునీకరించి, బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొబైల్ ఫోన్ల పంపిణీని హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని 'మా' గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తి, కాజీపేట, ఐనవోలు మండలాలకు చెందిన 146మంది అంగన్‌వాడీ టీచర్లకు వారు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు సేవలందిస్తున్న అంగన్‌వాడీల పనితీరును మెరుగుపరిచేందుకు సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ మొబైల్ ఫోన్ల ద్వారా రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, తద్వారా పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నేతలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ ప్రారంభం

- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర
- రైతులు సమస్యల పరిష్కారం కోసం 9347416178 నంబర్ కు కాల్ చేయండి





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** యాసంగి(రబీ)2025-26 సీజన్ కలెక్టరేట్ లోని సివిల్ సప్లై కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కోసం కంట్రోల్ రూమ్ ను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర గురువారం ప్రారంభించారు.సమస్యల పరిష్కారం కోసం రైతులు 93 47416178 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..యాసంగి (రబీ) 2025-26 సీజన్ ప్రారంభమైన సందర్భంగా ములుగు జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసేందుకు, రైతులకు ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయం లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం, రవాణా,మద్దతు ధర ఇతర సాంకేతిక ఇబ్బందులు తలెత్తినప్పుడు రైతులకు కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందని,సమస్యల ఫిర్యాదుల కోసం 9347416178 నంబరును సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా పౌరసరఫరాల శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,సివిల్ సప్లైస్ డిఎం కృష్ణవేణి, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు అరెస్ట్



**ఎల్కతుర్తి ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి )** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి ఫంక్షన్ హాల్ సమీపంలో గురువారం ఉదయం సుమారు 11 గంటల 15 నిమిషాల సమయంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ఎల్కతుర్తి ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఫంక్షన్ హాల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో అనుమానపదంగా కూర్చున్న ఇద్దరు వ్యక్తులను గమనించారు. వారి వద్ద పొగ వస్తుండడంతో తనిఖీ చేయగా వారు గంజాయి సేవిస్తున్నట్టు గుర్తించారు. అరెస్టు అయిన వారు కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామానికి చెందిన దుర్గం కృష్ణ కుమార్, సిద్దిపేట జిల్లా లక్ష్మం పురం గ్రామానికి చెందిన బోనగిరి సాయి కిరణ్ గా గుర్తించారు. వారి వద్ద నుంచి సుమారు 80 గ్రాముల గంజాయి దాని విలువ 4000 వేలు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. అదేవిధంగా రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ పులి రమేష్ తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, చెడు మార్గం వైపు వెళ్లొద్దు

- హసన్‌పర్తి సీఐ చేరాలు



**హసన్‌పర్తి,ఏప్రిల్-9(ప్రజాజ్యోతి):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపల్లె గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు గంజాయి,మత్తు పదార్థాలు, గుట్కా వంటి వాటి దుష్పరిణామాలపై పాటలు, నాటికల ద్వారా వివరించారు. గంజాయి విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. విద్య ప్రాధాన్యం, రహదారి ప్రమాదాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికత్వం నిషేధం, అత్యవసర సేవల వినియోగం, సీసీ కెమెరాల ప్రాముఖ్యత,వృద్ధాప్యంలో తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు.అలాగే మూఢనమ్మకాలపై మాయాజాల ప్రదర్శనతో చైతన్యం కలిగించారు. అంతర్జాల నేరాలు, పందేలు నిర్వహించే అనువర్తనాల మోసాలపై నాటిక ద్వారా హెచ్చరించి, సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 గురించి తెలియజేశారు.కార్యక్రమంలో హసన్‌పర్తి సీఐ చేరాలు,ఎస్సై రవి, గ్రామ సర్పంచ్ గాజు కృష్ణవేణి యుగంధర్ యాదవ్, ఉప సర్పంచ్ ఒంటెల కుమారస్వామి, పోలీసులు, కళాబృందం సభ్యులు, హెడ్ కానిస్టేబుళ్లు విలియం, వెంకటేశ్వర్లు, హోమ్ గార్డులు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు పాలకుర్తి సీహెచ్సీలో ఆయుష్ వైద్య శిబిరం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు (శుక్రవారం) కలెక్టరేట్ ఆవరణలో జరగాల్సిన మెగా ఆయుష్ వైద్య శిబిరం పాలకుర్తి సీహెచ్సీకి మార్చటం జరిగిందని జిల్లా ఆయుష్ అధికారిణి డా. మమత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పాలకుర్తి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆమె కోరారు. అదే విధంగా ఉదయం 6:30 గంటల నుంచి 7:30 గంటల వరకు జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక ధర్మకంచ మినీ స్టేడియం లో యోగా నిర్వహణ యథావిధిగా జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో వైద్య శిబిరంలో ఆయుర్వేద, యునాని, హోమియోపతికి సంబంధించిన వైద్యులు పాల్గొంటారని వివరించారు.

## పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు కార్యక్రమం ప్రారంభం

- పశుసంపద అభివృద్ధి కోసం ప్రతి రైతు విధిగా పశువులకు టీకాలు వేయించాలి
- సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి గ్రామంలో ఆవులు మరియు గేదెలలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం గురు వారం ప్రారంభించడం జరిగింది.గ్రామ సర్పంచ్ గారే సయేంద్ర మరియు రాయపర్తి పశు వైద్యాధికారిని డాక్టర్ శృతి, ఎల్ ఎస్ ఏ వెంకటయ్య,వి. ఏ గణేష్, కపిల్ గోపాలమిత్ర రమేష్ మరియు పశుపోషకులు పాల్గొ న్నారు . ఈ సందర్భంగా పశువుల డాక్టర్ శృతి పాల్గొని మాట్లాడుతూగాలికుంటు వ్యాధి సోకిన పశువు అధిక జ్వరంతో బాధపడుతుంది కాలి గిట్టలలో మరియు నోటిలో పుండ్లు ఏర్పడతాయి కాబట్టి రైతులు అందరూ తప్పనిసరి తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకా వేయించాలి అని రైతులకు సూచించారు.

## శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థికి స్టేట్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేసిన జైపాల్



**భూపాలపల్లి టౌన్,ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి,** 69వ స్కూల్ గేమ్స్ లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయిలో జయశంకర్ జిల్లా నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 17 కబడ్డీ జట్టు కి కెప్టెన్ వహిస్తూ, అత్యున్నతమైన ఆటను ప్రదర్శిస్తూ జట్టుకి గెలుపు కోసం కృషి చేసినందుకు క్రీడాకారుడు పాలిత సాయి చంద్ర కి స్టేట్ పార్టిసిపేషన్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ ను జిల్లా సెక్రెటరీ L.జైపాల్ సార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ పి.ఈ.టి సంఘ రఘుపతి యాదవ్ పాల్గొన్నారు.

## కోలాసోమయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

- పరుపాటి శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో కోలా నాగరాజు గౌడ్ తండ్రి కోలా సోమయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, తాటికాయల కేతమ్మ, మండల పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, ఈదులకంటి సంపత్, బొమ్మినేని సురేందర్ రెడ్డి, లేతకుల యకూబ్ రెడ్డి, కోలా కుమార్, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, బాధ సుధాకర్, నందనబోయిన యాకయ్య, ముని, బాధ సంపత్, బోయిని చిన్న కుమార్, సుధీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు



**పలిమెల ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన కల్లూరి సంజీవ్ ఆరోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గురువారం రోజున మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్ ఆర్థిక సహాయం అందించారు. మండలం లోని సర్వాయిపేట గ్రామానికి చెందిన కలుగూరి సంజీవ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం విధితమే కాగా విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్ దశ దిన కర్మకు హాజరై మృతుని కుటుంబాన్ని ఓదార్చి మృతుని భార్య శ్రావణి కి సహాయంగా 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయంగా 5000/- రూపాయల నగదును అందించడం తోపాటు మృతుని కుటుంబానికి అండగా ఉంటామని పార్టీ ఎళ్ల వేళలా ఆదుకుంటుందని భరోసా కల్పించడం తో పాటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సప్పిడి యేసయ్య, అనపర్తి కిష్టాస్వామి, కల్లూరి వెంకట్, దుర్గం నల్లగొండ, కుమ్మరి మహేష్, కాటెల రాజశేఖర్, ఎర్కరి అర్జయ్య, సప్పిడి అశోక్, ఎల్లూరి చంద్రయ్య, రొక్కాలి అశోక్, తిప్పనపల్లి రవీందర్, కల్లూరి సాగర్, కుమ్మరి బాపు తిప్పనపల్లి రాజు పలువురు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు,ఇండ్లు
- హెల్త్ కార్డులివ్వాలి
- సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడాలి
- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. దయా సాగర్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 9.** సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు, అక్రిడిటేషన్ కార్డులుసాధించుకోవాలనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి. దయాసాగర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా దయాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాజర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతుర నితెలిపారు. జ ర్నలిస్టుల తో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా పనిచేస్తుందన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తుందన్నారు. సుదీర్ఘంగా పెండింగ్ లో ఉన్న ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ వినతిపత్రాలు, దరఖాస్తులు ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి తెస్తుందన్నారు.భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఫీజు రాయితీ కల్పించడం లేదనీ, కావున అట్టి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు.సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ 2026 నూతన డైరీ నీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు,జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, రోంటా ల శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి,కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ టి. దుర్గయ్య,సలహాదారు రమేష్, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్,కార్యదర్శి కమలాకర్, కోశాధికారి భాస్కర్, మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రహీం పాషా, జోవర్ధన్,తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు మద్దతు తెలిపిన ధర్మసమాజ్ పార్టీ



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 9** గురువారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది ఈ ఉద్దేశించి కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన ఆర్థిక భారం లేని డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి బిఆర్ఎస్ ప్రభుత్వం కరెంటు ఉద్యోగులను మోసం చేసి ఆర్టిజన్ కార్మికులుగా మార్చింది కరెంటు ఉద్యోగుల సమస్య తెలంగాణ ప్రజల సమస్యగా మారే ప్రమాదం ఉంది దానివల్ల రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతదని సందర్భంగా డిమాండ్ చేస్తున్నా వారి డిమాండ్లను నెరవేర్చకపోతే ధర్మసమాజ్ పార్టీగా వారితో ఏ పోరాటకైనా సిద్ధపడతామని వారికి పూర్తి సంఘీభావాన్ని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వంగపండ్ల రాజయ్య యాదవ్ కొయ్యడ రమేష్ రేణిగుంట్ల మహేష్ మహేందర్ శీలపాక హరీష్ పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులుగా తోట శ్రీనివాస్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 9.** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులుగా తోట శ్రీనివాస్ ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి బి.దయాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ను జిల్లా కమిటీ సభ్యులు గా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు,జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, రోంటా ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి,కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ టి. దుర్గయ్య,సలహాదారు రమేష్, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్,కార్యదర్శి కమలాకర్, కోశాధికారి భాస్కర్, మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రహీం పాషా, జోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## చిలపాక పోశమ్మ చిత్రపటానికి ఘన నివాళి

- ఉప్పరపల్లి సర్పంచ్‌ను పరామర్శించిన పులి దేవేందర్ ముదిరాజ్



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత అత్త చిలపాక పోశమ్మ పెద్దకర్మ కార్యక్రమం గురువారం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఉప్పరపల్లి గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామస్తులతో కలిసి పోశమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. చిలపాక కుటుంబం గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. గతంలో ఎంపీటీసీగా, ప్రస్తుతం సర్పంచ్‌గా అనిత – మొగిలి దంపతులు అందిస్తున్న సేవలు మరువలేనివని గుర్తుచేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, ఇలాంటి కష్టసమయంలో గ్రామ ప్రజలంతా ఆ కుటుంబానికి అండగా నిలిచి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. తర్వాత పోశమ్మ కుమారులు సాంబయ్య, మొగిలి, కట్టయ్యలను ఆయన పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖాదర్, చిలపాక రవి, మద్ది నర్సయ్య, వట్టే శ్రీనివాస్ రెడ్డి, చిలపాక యాకయ్య, బొమ్మెర నరేందర్, చిలపాక అనిల్, చిలపాక బాబు, రాజశేఖర్, సుధాకర్, వినయ్, ప్రణయ్, సాంబ రాజ్, మేకల యాకయ్య, రాజు, చంద్రయ్య, వేణు, నర్సన్న, మేకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రెంచ్ లు తీయడం నిలిపివేయకపోతే పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి** గత అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి సాగు భూమిలో కందకాలు తీయడం నిలిపివేయాలని మూడు గుడాలకు సంబంధించిన పోడు సాగుదారులు ఒక గంట పాటు ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఐటీడీఏ లోని ఎస్డిసి గంట ప్రతాప్. డిడి దబ్బాకట్ల జనార్ధన్ లకు వినతి పత్రం అందించడం జరిగింది కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడినాము కలెక్టర్ ఫారెస్ట్ అధికారులు డిఎఫ్ఓ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఐటీడీఏ ముందు ధర్నా విరమింప చేసాము. అనంతరం ర్యాలీగా సబ్ డి ఎఫ్ ఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి గంట పాటు ధర్నా నిర్వహించి అనంతరం ఫారెస్ట్ రేంజర్ ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ ప్రతిమిష్ కేశవ. డిఆర్ఓ అప్సరున్నిసాబేగంలకు. వినతి పత్రం అందించడం జరిగింది.డీఎఫ్ఓ తో చర్చించి కందకాలు తీయడం నిలిపి వేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారూ. అనంతరం పోడు సాగుదారుల్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి దావూద్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు ఇంతకాలం పోడు సాగుదారుల జోలికి పోకుండా ఇప్పుడు అతి ఉత్సవం చూపించి వారిని గందరగోళానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంత జరుగుతున్న గుర్రాల బావిలో ట్రెంచ్ (కందకాలు ) తీయడం నిలిపివేయలేదని ఫారెస్ట్ అధికారులపై దావూద్ మండిపడ్డారు.అంతేకాకుండా గత ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిచి మీకు అన్ని హామీలు నెరవేరుస్తామని చెప్పి ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఈసారి కాంగ్రెస్ ను గెలిపిస్తే రోడ్లు, ఇంటి పన్ను, కరెంటు, స్కూలు, కులం సర్టిఫికెట్లు, మీరు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామని రెండున్నర సంవత్సరాలు గడిచిన ఏ ఒక్కటి నెరవేర్చకపోగా ఫారెస్ట్ వాళ్లను ఉసిగొల్పి సాగు భూముల్లో కందకాలు తీయిస్తున్నారని మరొక వైపు సీతక్కను. కాంగ్రెస్ పార్టీని అభాసుపాలు చేయడానికి కొంతమంది అధికారులు కంకణం కట్టుకొని పనిచేస్తున్నారని మంత్రి కి గుర్తు చేశారు. వెంటనే మంత్రి సీతక్క చొరవ తీసుకొని అతి ఉత్సవం ప్రదర్శిస్తున్న అధికారులకు చెక్కు పెట్టకపోతే ఇంకా విచ్చలవిడిగా ఇంకా వాళ్ళు ఇష్టరాజ్యంగా ప్రవర్తిస్తారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఇదే పద్ధతిలో అధికారులు కనుక వ్యవహరిస్తే పడుకున్న పామును తొక్కితే ఏ విధంగా ఉంటుందో ఆ విధంగా పరిస్థితులు విషమిస్తాయని దావూద్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఎల్ రవి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు. మండల కమిటీ సభ్యుడు తోలెం కృష్ణయ్య. మండల నాయకులు సమ్మయ్య సురేష్. దేవయ్య. జోగయ్య పాటు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో "విద్యుత్ ప్రజా బాట" కార్యక్రమం విజయవంతం



**ఏటూరునాగారం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి** మండల కేంద్రం లోని 12వ వార్డులో ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి 12 వార్డు మెంబర్ కోయిల కృష్ణవేణి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డీఈ జె. పురుషోత్తం, ఏఈ జె. స్వామి పర్యవేక్షణలో "విద్యుత్ ప్రజా బాట" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి వార్డు పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. స్థానిక ప్రజలు కూడా మంచి స్పందన వ్యక్తం చేస్తూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వార్డు మెంబర్ కోయిల కృష్ణవేణి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తిప్పని కోటేశ్వర్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని మల్లికార్జున మెడికల్ స్టోర్స్ యజమాని తిప్పని కోటేశ్వర్ తెలంగాణ కెమిస్ట్రీ&డ్రగిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని మెడికల్ స్టోర్స్ యజమానులు గురువారం శాలువాతో సన్మానించి, స్వీట్లు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిప్పని కోటేశ్వర్ మాట్లాడుతూ.. మెడికల్ షాప్ యజమానులకు కొన్ని సూచనలు,సలహాలు అందించి ఈ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ షాప్స్ యజమానుల సమస్యల పరిష్కారానికి తన శక్తిమేర కృషి చేస్తానన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఈ నెల 11న ఔషధ నియంత్రణ శాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి డిఎల్ఆర్ గార్డెన్ వరకు ర్యాలీ,అవగాహన సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్,రాజ్ మహ్మద్, తిరుపతి,కిరణ్,తోట అనిల్, బుస కుమార్,రవీందర్, కార్తీక్,నరేష్,శ్రీధర్ మెడికల్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల ఆయకట్టుకు సాగునీరు అందించాలి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్



**ఖానాపురం / ఏప్రిల్:9 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం పాకాల ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాకాల సరస్సులో గోదావరి నీళ్లు సరిపడా ఉన్నప్పటికీ రైతులకు సాగునీటిని అందించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. వరి పంటలకు నష్టం వాటిల్లక ముందే వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలం పరిశీలన



**కొడకండ్ల, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** కొడకండ్ల మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలంలో సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరావత్ సురేష్ నాయక్ స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ త్వరలో పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. కొడకండ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే యశ్వస్విని రెడ్డి సహకారం తో కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఏఎంసీ డైరక్టర్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్, కనకయ్య, మనోహర్, శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిహెచ్ లో బాలుడు కిడ్నాప్ యత్నం

## వివరాలు వెల్లడించిన ఏసిపి పండరి చేతన్

- తనకు కొడుకు పుట్టాడని కుటుంబ సభ్యులను నమ్మించేందుకు కిడ్నాప్ యత్నం చేసిన మహిళ



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)** జనగామ లోని ఎంసిహెచ్ ఆసుపత్రి నుండి బుధవారం సాయంత్రం నవజాత శిశు బాలుడిని కిడ్నాప్ చేసేందుకు ఒక మహిళ ప్రయత్నం చేసి ఆటోలో తీసుకెళ్తుండగా కుటుంబ సభ్యులు, స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. తీవ్ర కలకలం రేపిన ఈ ఘటనలో కిడ్నాప్ కు యత్నించిన మహిళను డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆద్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి వివరాలు తెలియజేసారు. గురువారం ఏసిపి పండరి చేతన్ తెలిపిన వివరాలు ప్రకారం రఘునాథపల్లి కి చెందిన తల్లపల్లి జ్యోతి అలియాస్ శాగా జ్యోతి, మల్లంపల్లి గ్రామానికి చెందిన తల్లపల్లి రాజుతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అనంతరం 2021 సంవత్సరంలో భర్త రాజు అనారోగ్య సమస్యలతో మరణించాడు. తర్వాత 2022 సంవత్సరంలో శాగా సురేష్‌తో రెండో వివాహం చేసుకుంది. అతనికి మొదటి భార్య ద్వారా ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో గత ఆగస్టు నెలలో జ్యోతి గర్భవతి కావడంతో, పుట్టబోయే శిశువు గురించి వైద్య పరీక్షలు చేయించుకోగా మళ్లీ ఆడపిల్ల పుడుతుందని తెలిసి భయంతో గర్భస్రావం చేసుకుంది. ఈ విషయం తన భర్తకు, తల్లిదండ్రులకు తెలియకుండా ఉంచింది. తన భర్తను నమ్మించడానికి, మగపిల్లవాడిని వారసుడిగా చూపించాలని ఉద్దేశంతో, గతంలో ఎంసిహెచ్ ఆసుపత్రిలో చెకప్ కోసం వెళ్లినప్పుడు అక్కడ రద్దీగా ఉండటాన్ని గమనించి, సులభంగా బిడ్డను తీసుకెళ్లవచ్చని భావించింది. దీంతో బుధవారం సాయంత్రం ఎంసిహెచ్ ఆసుపత్రికి వెళ్లి, పిల్లల వార్డులోకి ప్రవేశించింది. అదే సమయంలో ఒక బాబు ఏడుస్తుండగా, డైపర్ మార్చాలని సెక్యూరిటీ గార్డును నమ్మించి లోపలికి వెళ్లి ఆ బేబీ బాయ్‌ను తీసుకుంది. అనంతరం “పాలు తాగిపిస్తాను” అని చెప్పి గుర్తు తెలియని ఆటోలో జనగామ వైపు బయలుదేరింది. అయితే బాబు సంబంధిత కుటుంబ సభ్యులు ఆమెను పట్టుకుని, అనంతరం బిడ్డను సురక్షితంగా చంపక్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి పండరీచేతన్, సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సైలు భరత్, రతీష్, పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకం అమలుపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో నిర్దేశించిన లక్ష్యాల వంటి పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవలంబన, రైతులకు సులభతరంగా రుణ సహాయం అందించడం, ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, మేలైన నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని సూచించారు. పీఎండీడీకేవై పథకం అమలులో జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి, లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఉద్యాన శాఖ అధికారి రవి కాంత్, పశుసంవర్ధక శాఖ అధికారి మురళీధర్ రావు, మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, మార్కెటింగ్ శాఖ అధికారి రామకృష్ణ, సహకార శాఖ అధికారి కోదండరాములు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి వసంత, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, కేవీకే మామ్నూర్ శాస్త్రవేత్త, నాబార్డ్ ఏజీఎం, ఇతర అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తికి అడుగులు

- అశ్వారావుపల్లిలో సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి గ్రామ పరిధిలో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ కు సంబంధించి స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటుకు కేటాయించిన భూమి పరిస్థితిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని తక్షణమే శుభ్రపరిచి, చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ద్వారా పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఏ వసంత, రెడ్కో అధికారులు, వెండర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):** నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన అత్యాచార నేర కేసులో కోర్టు తీర్పు వెలువరించింది. క్రైమ్ నంబర్ 353/2021, ఎస్సీ నంబర్ 349 /2022 కింద నమోదు చేసిన ఈ కేసును వరంగల్ 1వ అదనపు సెషన్స్ న్యాయస్థానం విచారించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 417, 420, 376, 406, 506 కింద నమోదైన ఈ కేసులో ప్రధాన నిందితుడు అకుతోట శిరీష్‌పై ఆరోపణలు రుజువైనట్లు కోర్టు నిర్ధారించింది. దీనితో అతనికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.55,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జి. ప్రేమలత తీర్పు వెల్లడించారు. ఇక రెండో నిందితుడు ఆకుతోట సుధాకర్‌కు రూ.1,000 జరిమానా విధిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులపై చార్జిషీట్ దాఖలు చేయగా, విచారణ అనంతరం కోర్టు ఈ తీర్పును ప్రకటించింది. ఇదిలా ఉండగా, ప్రధాన నిందితుడు స్థానికంగా అధికార పార్టీకి చెందిన ఒక కార్పొరేటర్ భర్తగా గుర్తింపు పొందిన వ్యక్తి కావడం గమనార్హం. అయినప్పటికీ న్యాయస్థానం ఆధారాల మేరకు విచారణ జరిపి తగిన తీర్పు వెలువరించింది. ఈ కేసును వరంగల్ 1వ అదనపు సెషన్స్ జడ్జి జి. ప్రేమలత విచారించి తుది తీర్పు ప్రకటించారు. నిందితుడికి విధించిన శిక్ష ఇటువంటి నేరాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా భావిస్తున్నారు.

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన సర్పంచులు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 09** ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ అడ్లూరి రాజేశ్వరరావు ను స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మరావుపేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్, పరశురాంపల్లి, సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ నగరంపల్లి సర్పంచ్ కొడాలి హైమావతి ధనుంజయ యాదవ్ గ్రామాల సర్పంచ్‌లు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతులు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 09** ఇటీవల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వరరావు ను గురువారం గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ గణపురం గ్రామ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు తాసిల్దార్ సానుకూలంగా స్పందించారు.

## ఆర్టిజన్ కార్మికులను ప్రభుత్వం చర్చలకు పిలవాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 09** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని కేటీపిపి ఆర్టిజన్ కార్మికుల ను ప్రభుత్వం చర్చలకు పిలవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సంస్థల్లో ఒకే విధమైన పనిని నిర్వహిస్తున్న కార్మికులకు వేర్వేరు సేవా నియమాలు అమలు చేయడం అన్యాయమని అన్నారు.రెగ్యులర్ కార్మికులతో సమానంగా బూడిద, బొగ్గు ధూళిని పీలుస్తూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆర్టిజన్ కార్మికులను యాజమాన్యం రెండవ శ్రేణి కార్మికులుగా చూడడం బాధాకరమని పేర్కొన్నారు.నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన కార్మిక సంఘాల సంయుక్త చర్య కమిటీ నాయకత్వాన్ని వెంటనే చర్చలకు ఆహ్వానించి సమస్యను త్వరగా పరిష్కరించాలని విద్యుత్ సంస్థ యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గుర్జపెల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్, నాయకులు సొతుకు ప్రవీణ్ కార్మిక సంఘాల సంయుక్త కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతుండగా బైక్ ఢీ: వ్యక్తికి తీవ్ర గాయాలు

**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై రాజేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కట్టయ్యపల్లె గ్రామానికి చెందిన వరంగంటి కొమారస్వామి గురువారం రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురయ్యారు.చెన్నారావుపేట నుండి కోనాపురం గ్రామానికి టూ వీలర్ బైక్‌పై వెళ్తున్న వనపర్తి అనిల్, రోడ్డు దాటుతున్న కొమారస్వామిని బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కొమారస్వామికి తీవ్ర గాయాలవ్వడంతో, స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. బాధితుడి కుమారుడు రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాజేష్‌రెడ్డి వెల్లడించారు.

## రెండో రోజు ఆర్టిసన్ కార్మికుల నిరవధిక సమ్మె

- విద్యా అర్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని డిమాండ్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):** తెలంగాణ విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిసన్ కార్మికులు తమ విద్యా అర్హతలను పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలలో కన్వర్షన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగు రోడ్డు లోని విద్యుత్ కార్యాలయంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొంటూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ టీజీట్రాన్స్‌కో కన్వీనర్ మరియు జేఏసీ అడ్వైజర్ వడ్డేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్టిసన్ కార్మికులు సంవత్సరాలుగా శాఖలో సేవలందిస్తున్నప్పటికీ, వారి విద్యా అర్హతలకు అనుగుణంగా కన్వర్షన్ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జేఏసీ కన్వీనర్ కందికొండ వెంకటేష్ మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో ఆర్టిసన్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయినప్పటికీ వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమ్మెలో కార్మికులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. సమ్మె కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, మూర్తి, ఆనంద్, రాజన్న, కోటి, రాజేష్, మహిళా నాయకురాలు సృజనతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పలువురు ఆర్టిసన్ కార్మికులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సర్పంచ్ దంపతులు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 09** గణపురం మండల కేంద్రానికి చెందిన తడక సాంబయ్య గౌడ్, సమ్మక్క దంపతుల మనుమరాలు ముక్కెర హరీష్ గౌడ్, శృతి దంపతుల కుమార్తె హరి ప్రీతి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు గురువారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలను బహుకరించారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 09** గణపురం మండల కేంద్రానికి చెందిన ఎస్సీ కాలనీ వాసి పెండ్యాల తిరుపతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎర్రమ్మ గడ్డ అది జాంబవ యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి బియ్యం 5 లీటర్ల వంట నూనె క్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కమిటీ అధ్యక్షులు జన్నె పవన్ కల్యాణ్, గౌరవ అధ్యక్షులు సామర్ల నాగరాజు, గౌరవ సలహాదారు మంద మహేష్, యూత్ కమిటీ సభ్యులు కొయ్యల. రమేష్, రేణుకుంట్ల ఆనంద వర్ధన్, మెరుగు శంకర్,చిలువేరు విద్యా సాగర్, కొయ్యల .మురళి, పెండ్యాల శ్రీకాంత్ దుప్పటి,అంజి, ఆలూరి.విన్ను, ఇంజపెల్లి రిషి, కటుకురీ. చింటు సామర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



- సమ్మేళన సమితి అధ్యక్షుడు కండికొండ మోహన్

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):** రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 14న మంగళవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు కందికొండ మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం రంగశాయిపేట మహంకాళి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం కరపత్రాలను, పోస్టర్ లను, డోర్ స్టిక్కర్లను హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత అధ్యాపకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ అధ్యక్షులు చిలుకమారి సంజీవ్ జీ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చాటి చెబుతూ, సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు హిందూ సమ్మేళనాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందువుల ఐక్యతే జాతీయ సమైక్యతకు నిదర్శనం అన్నారు. మన భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిధులుగా ఆధ్యాత్మిక గురువులు శ్రీ స్థిత ప్రజ్ఞానంద సరస్వతి, ముఖ్య వక్తగా అఖిలభారత వనవాసి కళ్యాణ పరిషత్ మార్గదర్శి పొన్నపల్లి వెంకట రామ సోమయాజులు, మహిళా వక్తగా విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు బోయినపల్లి రాధ పాల్గొంటున్నట్లు తెలిపారు. రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంభునిపేట, రంగశాయిపేట ప్రాంతం కాలనీ ముఖ్యులు, ఉత్సవ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నాయకుల దృష్టి



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండల పరిధిలోని గంటకుంట గుత్తి కోయగూడెం గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకునే కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకుడు చిటమట రఘు గ్రామాన్ని సందర్శించి, స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల లోపాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను ఆయన శ్రద్ధగా విన్నారు. ఈ సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ, ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరేలా కృషి చేయడం తమ బాధ్యత అని, త్వరితగతిన పరిష్కారానికి ప్రయత్నిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, సొలం వెంకటనారాయణ, వేణు, ప్రశాంత్, తరుణ్, మదరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వివరించారు.

## మక్క రైతుకు దక్కని మద్దతు

- **రూ.2400 ఆశ చూపి.. రూ. 1750 కే కొనుగోలు**
- **కొనుగోలు కేంద్రాలు లేక వ్యాపారుల చెంతకు రైతన్న**
- **మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే మేలు జరిగింది: సర్పంచ్ గడ్డం రజిత సురేష్**



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)**ప్రభుత్వ సూచనల మేరకు రబీ సీజన్‌లో ఆశలతో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రస్తుతం నిరాశే ఎదురవుతోంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2,400 కాగా, క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దిగుబడి చేతికొచ్చిన తరుణంలో అమ్ముకునే మార్గం లేక అన్నదాతలు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

**క్వింటాకు రూ.650 నష్టం...**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభం కాకపోవడంతో, ప్రైవేటు వ్యాపారులు ఇదే అదనుగా రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. బయట మార్కెట్‌లో క్వింటాకు కేవలం రూ.1,750 మాత్రమే ధర చెల్లిస్తుండటంతో, రైతు ప్రతి క్వింటాపై సుమారు 650 రూపాయల వరకు నష్టపోవాల్సి వస్తోంది.ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కేసీఆర్ హయాంలోనే రైతుకు భరోసా....** ఈ సందర్భంగా సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత సురేష్ మాట్లాడుతూ..గత కేసీఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు.గతంలో పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేవారు. దీనివల్ల రైతుకు మద్దతు ధరపై భరోసా ఉండేదనీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి సగం పంట అమ్ముడు పోయి న తర్వాత కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. అది కూడా అనేక నిబంధనలు పెట్టి కేవలం 25 శాతం పంటను మాత్రమే సేకరిస్తున్నారు.అని ఆమె విమర్శించారు.

**తక్షణమే కేంద్రాలు ఏర్పాటు చేయాలి...**ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని సర్పంచ్ రజిత సురేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# ఐకేపి మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**లింగాల గణపురం, ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి)**
మండలంలోని కుందారం గ్రామం మొక్కజొన్నలకు కేంద్ర అనే ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు ఇబ్బందులు లేకుండా అందరూ సమన్వయంతో పని చేయాలి కొనుగోలు కేంద్రం వద్ద టెంట్, త్రాగు నీరు, అందుబాటులో ఉండాలి కుందారం గ్రామంలో మొట్ట మొదటిసారిగా ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి చేయడం అభినందనీయమని అన్నారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుందారం క్రాస్ వద్ద ఎంపీ నిధులు 2లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. అలాగే పటేల్ గూడెం గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులు 2లక్షలతో నూతనంగా నిర్మించిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. పక్కనే ఉన్న అంగన్వాడీ సెంటర్ పరిశీలించి చిన్నారులతో సరదాగా ముచ్చటించారు.
మహిళా సంఘాల ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ఉమ్మడి జిల్లాలోనే మొట్ట మొదటిసారి అని అన్నారు. ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్క్ ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు త్రాగు నీరు, టెంట్, అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లో 3లక్షల 50వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు అవుతుందని మన జనగామ ప్రాంతంలోనే 12 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న ఎకరానికి 30 నుండి 35క్వింటాల్ల దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ లెక్కన బయట దళారులు, వ్యాపారస్తులు మక్కలను 1600 నుండి 1700 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని దింతో మొక్కజొన్న రైతులు ఎకరానికి 20వేలు నష్టపోతున్నారని తెలిపారు. మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయాన్ని అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో మొట్టమొదటి మక్కల కొనుగోలు కేంద్రాన్ని మన స్టేషన్ ఘనపూర్ లోనే ప్రారంభించుకున్నామని తెలిపారు. అయితే ఒక్క కొనుగోలు కేంద్రం వల్ల రైతులు మొక్కజొన్నలు అమ్ముకోవడం కోసం ఇబ్బంది పడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారితో మాట్లాడి మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించి ఇప్పుడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 6మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి మక్కలను 14శాతానికి తక్కువగా తేమ శాతం ఉండే విధంగా మక్కలను అరబెట్టుకొని తీసుకురావాలని రైతులకు సూచించారు. కుందారం గ్రామం కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని తెలిపారు. నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి కుందారం గ్రామంలో ఎస్సి కాలనిలో 30లక్షలతో సిసి రోడ్లు మంజూరు చేశానని తెలిపారు. ఈజీఎస్ నిధులతో మరో 30లక్షల సిసి రోడ్లు,మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సైతం 10లక్షలు మంజూరు చేస్తానని అలాగే రెండో విడతలో కుందారం గ్రామానికి 55 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచు, కూకట్ల రాజు ,మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివ కుమార్, ఉపసర్పంచ్ పాలమాకుల రవి ,సీనియర్ నాయకులు వంగ నాగ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్ల బాబు,జనగామ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ప్రవీణ్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- **ఎం సిపిఐ యు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్.**



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)**
మండలంలోని మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎం సిపిఐ యు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మద్దతు ధర రూ. 2,400 చెల్లించాలిప్రస్తుతం మొక్కజొన్న కోతలు ప్రారంభమైన నేపథ్యంలో, రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలకు క్వింటాలుకు రూ. 2,400 మద్దతు ధర ఏంఎస్ పి ప్రకటించి, నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేయాలని కోరారు.గ్రామాల్లోనూ కేంద్రాలు ఏర్పాటు చేయాలి..రైతులకు రవాణా సౌకర్యం భారంగా మారుతోందని, కేవలం మండల కేంద్రంలోనే కాకుండా ప్రతి గ్రామంలోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రమేష్ కోరారు. తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని, దళారుల చేతిలో మోసపోకుండా ఉంటారని పేర్కొన్నారు.ప్రభుత్వం స్పందించకుంటే పోరాటంమొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు ప్రక్రియను మొదలుపెట్టాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

- **అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి**
- **వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె. మల్లికార్జున రావు**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 ( ప్రజాజ్యోతి ):** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నేడు (శుక్రవారం) మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. మల్లికార్జున రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అవసరమైన రక్తాన్ని అందించడమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, అన్ని శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం అనేది గొప్ప సేవగా భావించి, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి )** నర్సంపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పల సుదర్శన్ ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పల సుదర్శన్ ని వారి ఇంటి వద్ద పరామర్శించారు. హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో వైద్య ఖర్చులకు 2 లక్షల ఎల్ఓసిని ఇప్పించి తదుపరి చికిత్స కోసం డాక్టర్స్ తో మాట్లాడి పూర్తి వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు, రావుల సతీష్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి , పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు,కంటెస్టెడ్ కౌన్సిలర్ వార్డు బాధ్యులు,పాల్గొన్నారు.



# వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం







**వరంగల్ సిటీ, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):** వరంగల్ నగరం బొల్లికుంట లోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ & అప్లైడ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ –2026 అంశంపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డా. టి. హరినాథ్ (డీజీఎం, ఈసీఐఎల్, హైదరాబాద్) ప్రారంభోత్సవం నిర్వహించి ప్రసంగించారు. ఇంజినీరింగ్, టెక్నాలజీ రంగాల్లో వేగంగా జరుగుతున్న మార్పులను ప్రస్తావిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణలపై దృష్టిసారించాలని సూచించారు. కళాశాల యాజమాన్యం ప్రతినిధులు మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తూ వాగ్దేవి కాలేజ్ ముందంజలో ఉందని తెలిపారు. ఇలాంటి సదస్సులు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. డైరెక్టర్లు డా. సీహెచ్. వాణి దేవి, డా. సీహెచ్. వాహిని దేవి విద్యార్థులు సాంకేతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. కాన్ఫరెన్స్ చైర్ డా. కె. ప్రకాశ్ (ప్రిన్సిపాల్) అధ్యక్షత వహించగా, కో–చైర్ డా. కె. రంజిత్ కుమార్ సదస్సు సాంకేతిక అంశాలను వివరించారు. కన్వీనర్ డా. కె. తిరుపతి రావు కార్యక్రమ నిర్వహణలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కో–కన్వీనర్లు డా. పి. శైలజ, డా. వేణు కేసిరెడ్డి, రియాజ్ సయ్యద్ సమన్వయంతో ఈ సదస్సు విజయవంతంగా కొనసాగుతోంది. దేశ, విదేశాల నుండి వచ్చిన పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించి వివిధ సాంకేతిక అంశాలపై చర్చలు జరుపుతున్నారు. ఈ సదస్సు ద్వారా ఇంజినీరింగ్, టెక్నాలజీ, అప్లైడ్ మేనేజ్‌మెంట్ రంగాల్లో తాజా అభివృద్ధులు, పరిశోధనావకాశాలపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

## యువతి అనుమానాస్పద మృతి గ్యాంగ్ రేప్ ఆరోపణలు





**వర్ధన్నపేట ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, రాయపర్తి మండల పరిధిలోని ఏకే తండాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్థానికంగా నివసించే 21 సంవత్సరాల యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం సంచలనం రేపింది. ఈ ఘటనపై యువతి కుటుంబ సభ్యులు గ్యాంగ్ రేప్ జరిగి, అనంతరం హత్య చేసినట్లు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, నిన్న రాత్రి రావూరు తండాకు చెందిన నలుగురు యువకులు యువతిపై దాడి చేసి అత్యాచారం చేసి, అనంతరం హత్య చేసి వదిలేశారని వారు ఆరోపిస్తున్నారు. తీవ్ర రక్తస్రావంతో యువతి మృతి చెందిందని తెలిపారు. మృతదేహాన్ని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించగా, పోలీసులపై నిర్లక్ష్యం ఆరోపిస్తూ యువతి కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఫిర్యాదును పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ మార్చురీ ముందు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. అలాగే, ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకులు ఎప్పుడూ గంజాయి మత్తులో ఉండేవారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, అప్పటివరకు పోస్టుమార్టం చేయనివ్వమని వారు స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు స్పందించి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బొల్లికుంట మడెలయ్య గుడి నిర్మాణానికి రూ.25,116 విరాళం



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):** నగరంలోని ఖిలా వరంగల్ మండలం 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామంలో మడెలయ్య గుడి నిర్మాణానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోల్తి కిరణ్ గౌడ్ విరాళం అందజేశారు. శ్రీ కోదండరామ రజక సంఘం ఆధ్వర్యంలో, కులదేవుడు మడెలయ్య గుడి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామ రజక సంఘం అధ్యక్షుడు కందుల సారంగం నేతృత్వంలో సంఘం పెద్దలు సోల్తి కిరణ్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి సహాయం కోరారు. దీనికి స్పందించిన కిరణ్ గౌడ్, సంఘం పెద్దల సమక్షంలో రూ.25,116ల విరాళాన్ని గుడి నిర్మాణానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనులకు తన వంతు సహకారం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కందుల సారంగం, గట్టుకొప్పుల ప్రసాద్, పాశం వెంకన్న, కందుల పెద్దరాజు, గట్టికొప్పుల సాలయ్య, గంగారాజు, ఎల్లయ్య, రాజేష్, కందుల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల నిలయంలో వారాంతపు సంత




**నల్లబెల్లి, ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే అంగడి ప్రధాన రహదారిపై ఏర్పాటు కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మెయిన్ రోడ్డుపై పండ్లు, దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఎప్పుడెప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితితో వినియోగదారులు, వ్యాపారస్తులుభయాందోళనకు గురవుతున్నారు. అంగడి వ్యాపారాలు రహదారి మీద కొనసాగడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంగడికి వచ్చే కొనుగోలుదారులు వాహనాల రాకపోకల తో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు స్థానిక దుకాణదారులు కూడా వ్యాపారాలకు ఆటంకం కలుగుతోందని వాపోతున్నారు. అలాగే అంగడిలో తాగునీరు, మరుగుదొడ్లు మౌలిక సదుపాయాలు పూర్తిగా లేకపోవడంతో మహిళ వ్యాపారస్తుల బాధలు వర్ణనాతీతం అంగడికి వచ్చే ప్రజలకు కనీస వసతులు లేక అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్పందించి అంగడికి తగిన స్థలాన్ని కేటాయించి రహదారిపై కాకుండా వేరే తరలించాలని వ్యాపారస్తులు, వినియోగదారులు కోరుతున్నారు. అలాగే తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రామానుజాపూర్ 9వ వార్డులో నీటి సమస్యకు పరిష్కారం



**వెంకటాపూర్ ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామంలోని 9వ వార్డులో సర్పంచ్ పెండెల అశోక్ నీటి సమస్యను తీర్చారు.గతంలో వేసిన బోరుబావికి మరమ్మతులు చేపట్టి నూతన మోటర్ పంపుసెట్ ఏర్పాటు చేశారు.దానిని గురువారం సర్పంచ్ పెండెల అశోక్ ఉప సర్పంచ్ రావుల రవిందర్ లు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలో వేసవి నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సర్పంచ్ పెండెల అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..9వ వార్డులో ప్రజలు చాలా రోజుల నుండి నీటి సమస్య వల్ల అనేక ఇబ్బందులుఎదుర్కొన్నారని, నేటితో వారి నీటి సమస్యకు పరిష్కారం జరిగిందని తెలిపారు.దీనికి గాను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను వార్డు ప్రజలు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండెల అశోక్ తో పాటు ఉపసర్పంచ్ రావుల రవీందర్,వార్డు సభ్యుడు దుద్దిల్ల విజేందర్,శెట్టి మహేష్,గొల్లపెల్లి రాజ కొమురు,శుక్లాచారి,రావుల సాయిలు,మాదాసు రాకేష్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు




**వరంగల్ తూర్పు ఏప్రిల్09 ప్రజా జ్యోతి** వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ పల్లవి హాస్పిటల్ ప్రాంతంలో ఎండా కాలం లో ప్రజల దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో 35 డివిజన్ ఇండిపెండెంట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ క్యాండిడేట్ మెరుగు అశోక్ చలివేంద్రం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమం లో 35 డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, తోట బాబురావు, కొత్తగట్టు శ్యాం సుందర్, తడకపెల్లి భాస్కర్, వనపర్తి యుగంధర్,నీలం సమ్మయ్య, తోగరు వేణు, రాంబాబు, రామచందర్, బజ్జూరి అంజయ్య, మెంగనీ రాజు, అంకతి అఖిల్ ,సాయి, తఫిక్, గడ్డం సాయి విక్షిత్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపల్లిలో సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన

- - పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తికి అడుగులు
- - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రఘునాథపల్లి, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి )** రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి గ్రామ పరిధిలో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ కు సంబంధించి స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటుకు కేటాయించిన భూమి పరిస్థితిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని తక్షణమే శుభ్రపరిచి, చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ద్వారా పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఏ వసంత, రెడ్కో అధికారులు, వెండర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

